జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం




శనివారం | 17 | జనవరి | 2026 ◆ పేజీలు : 3


## పెన్షనర్ల న్యాయమైన హక్కుల కోసం మద్దతుగా ఉంటా.. చంద్రావతి



**ఖమ్మం వైరా జనవరి 16 ప్రజా జ్యోతి** పెన్షనర్స్ తమ న్యాయమైన హక్కుల పోరాటంలో అండగా ఉండాలని వైరా మాజీ మొదటి ఎమ్మెల్యే బానోతు చంద్రావతి పెన్షనర్ భవన్లో విశ్రాంతి ఉద్యోగులతో కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఉద్యోగులందరికీ స్వీట్లు పంచి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేను మీ ఇంటి ఆడబిడ్డగా పండక్కి వచ్చానని ఆప్యాయంగా పలకరించారు పండగ పూట మిమ్మల్ని అందరినీ

మిగతా 2 లో...



# ప్రస్తుత కాలంలో మానవ జీవనశైలిలో వస్తున్న మార్పులు

- **మారుతున్న మానవ జీవనశైలి - సవాళ్లు, భవిష్యత్తు**

నేటి ఆధునిక యుగంలో మానవుని మనుగడ శైలి గతంతో పోలిస్తే విప్లవాత్మకమైన మార్పులకు లోనైంది. సాంకేతికత పెరిగినప్పటికీ, మనిషి తన సహజసిద్ధమైన జీవన సూత్రాలకు దూరమవుతున్నాడనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ మార్పులపై సాంకేతికతపై అతివ్యాప్తి నేడు మనిషి ఉదయం లేచినప్పటి నుండి రాత్రి పడుకోబోయే వరకు స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ మాయాజాలంలో చిక్కుకుపోతున్నాడు.యాంత్రిక జీవనం ఒకప్పుడు ప్రకృతితో కలిసి సాగిన మనిషి జీవనం, నేడు కేవలం గడియారం ముల్లుతో పోటీ పడే యాంత్రిక జీవనంగా మారింది.శారీరక శ్రమ తగ్గడం,కూర్చుని చేసే పనులు పెరగడంతో చిన్న వయసులోనే మధుమేహం,రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులు చుట్టుముడుతున్నాయి.పోషక విలువలున్న సంప్రదాయ ఆహారాన్ని విస్మరించి, జంక్ ఫుడ్,ప్రాసెస్డ్ ఫుడ్ వైపు మొగ్గు చూపడం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది.సోషల్ మీడియాలో వేలమంది మిత్రులు ఉన్నా,కళ్లముందు ఉన్న మనుషులతో మాట్లాడే తీరిక లేని ఒంటరితనం పెరిగిపోతోంది.ఉమ్మడి కుటుంబాల నుంచి విడిపోయి,కేవలం వ్యక్తిగత స్వేచ్ఛకే ప్రాధాన్యతనిస్తూ కుటుంబ విలువలను మర్చిపోతున్నారు.విచ్చలవిడి పట్టణీకరణ, ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతిని, మానవ మనుగడకే ముప్పు వాటిల్లుతోంది. ఎప్పుడూ ఏదో సాధించాలనే తపన, అంతులేని పోటీ మానవుడిని తీవ్రమైన మానసిక ఒత్తిడికి (స్ట్రెస్) గురిచేస్తోంది. గ్యాడ్జెట్ల ప్రభావంతో కనీస నిద్రకు దూరం కావడం వల్ల మెదడు పనితీరు మందగించి, చిరాకు, అసహనం పెరుగుతున్నాయి. స్వార్థం పెరిగిపోయి, తోటి మనిషికి సహాయం చేసే గుణం తగ్గిపోవడం సమాజానికి గొడ్డలి పెట్టుగా మారింది.మానవ మనుగడ సరైన మార్గంలో సాగాలంటే మనిషి మళ్లీ ప్రకృతికి దగ్గరవ్వాలి. సాంకేతికతను అవసరానికి వాడుకుంటూ, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. మానవీయ సంబంధాలను గౌరవిస్తూ,పర్యావరణాన్ని కాపాడుకున్నప్పుడే రాబోయే తరాలకు మనం ఒక సురక్షితమైన ప్రపంచాన్ని అందించగలం. మార్పు అనేది వ్యక్తి నుంచే మొదలవ్వాలి.

– ప్రజాజ్యోతి పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో అంతోటి శ్రీనివాస్



ప్రజా జ్యోతి దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు

# ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా కీలక పాత్ర పోషించాలి

- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి
- ప్రజా జ్యోతి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** గురువారం టి వి సి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రజా జ్యోతి' దినపత్రిక రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పత్రికా రంగం పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ప్రజా జ్యోతి పత్రిక నిరంతరం ప్రజల గొంతుకగా ఉంటూ, క్షేత్రస్థాయి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో ముందుండాలని మంత్రి కోరారు.విలువల కూడిన జర్నలిజం వార్తల ప్రసారంలో నైతిక విలువలు పాటిస్తూ, నిజానిజాలను నిర్భయంగా వెల్లడించాలని ఆయన సూచించారు.ప్రభుత్వ సహకారం జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని,అర్హులైన ప్రతి విలేకరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఆకర్షణీయమైన డిజైన్ తో,అన్ని ముఖ్యమైన వివరాలతో క్యాలెండర్ ను రూపొందించిన ప్రజా జ్యోతి యాజమాన్యాన్ని, సిబ్బందిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి పత్రికా బ్యూరో అంతోటి శ్రీనివాస్, మండల ఆర్సీలు జగదీష్, శ్రీనివాస్, శ్రీను,బిక్షం,టిడబ్ల్యూజేఎఫ్ హెచ్2843 జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నాన్నబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, కమిటీ సభ్యులు ప్రజా జ్యోతి పత్రిక విలేకరులు మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. పత్రిక అభివృద్ధికి మంత్రి చూపిస్తున్న చొరవ పట్ల హర్షం వ్యక్తం చేశారు.చివరగా,రాష్ట్ర ప్రజలందరికీ పత్రికల్లో పని చేసే ప్రతి ఒక్కరికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాత కమలాపురంలో ఎన్ టి ఆర్ క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరణ



**కారేపల్లి, జనవరి 16,ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలోని పాత కమలాపురం గ్రామపంచాయతీలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ లను కొత్త వెంకట్ చౌదరి, సర్పంచ్ తేజావత్ బాబురావు ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాత కమలాపురం యూత్ ఫోర్స్,గ్రామ పెద్దలు, సీనియర్, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు, మాజీ ఎంపీటీసీ ధారావత్ పాండ్యా నాయక్, భూక్యా రవి, తెలుగు దేశం పార్టీ పాత కమలాపురం గ్రామపంచాయతీ అధ్యక్షులు కొత్త తిరుపతయ్య, భానోత్ రాంబాబు, తోటకూరి తిరుపతయ్య, కొల్లి తిరుపతయ్య,శ్రీరాముల నాగేశ్వరరావు, కోటేష్, కాటిని రామారావు, కోడిమల్ల వెంకన్న, కాటిని సురేష్, అంజయ్య,పీకేపి యూత్ ఫోర్స్, ఎన్టీఆర్ సేవాసమితి మెంబర్స్ నరేష్, లక్ష్మీనారాయణ,వేణు,శ్రావణ్,ఉమేష్‌బాబు,నందు, అరవింద్,అజ్జు,ప్రదీప్, రాజ్, జగన్, పవన్, ఆనంద్ బాబు, సాయి, శరత్,అశోక్,నవీన్, చాగంటి నరేష్, రేపాల సాయి, ఎన్టీఆర్ అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులు ఐక్యం కావాల్సిన అవసరం ఉంది.

- ఎర్రజెండాలు ఒకే గొడుగు కింద కు ఖమ్మం సభ వేదిక.
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్



**నేలకొండపల్లి, జనవరి 16 ప్రజా జ్యోతి :** కమ్యూనిస్టులు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ తెలిపారు. స్థానిక కర్నాటి కృష్ణయ్య భవన్ లో శుక్రవారం విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దేశంలో ఉన్న కమ్యూనిస్టులు అంతా ఒకే తాటిపై రావాల్సిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వందేళ్లను పూర్తి చేసుకున్న సీపీఐ ఖమ్మం లో ఈ నెల 18 న బహిరంగ సభ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభ కమ్యూనిస్టులు ఒకే గొడుగు కింద కు వచ్చే విధంగా కార్యచరణ వేదిక గా నిలుస్తుందని అన్నారు. ఖమ్మం సభకు నేలకొండపల్లి నుంచి భారీ ఎత్తున తరలివెళ్లనున్నట్లు తెలిపారు. –జాతీయ నాయకుల వేషదారణ. డప్పు వాయిద్యాలతో 3 కిలోమీటర్ల వరకు ప్రదర్శన చేయనున్నట్లు తెలిపారు. 3 వేల మందితో పెద్ద ఎత్తున ర్యాలీ చేస్తున్నట్లు తెలిపారు. వామపక్షాలు ఏకతాటి పై రానున్నట్లు తెలిపారు. ఖమ్మం సభ కు అన్ని ఎర్ర జెండా పార్టీలను అహ్వానిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభ, ప్రదర్శన ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, అనంతు పుల్లయ్య, కాశిబోయిన అయోధ్య, ఎలగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా సంక్రాంత్రి సంబురాలు



**నేలకొండపల్లి, జనవరి 16 ప్రజా జ్యోతి:** మండలం లోని ఆయా గ్రామాలలో సంక్రాంత్రి సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంక్రాంత్రి ను పురష్కరించుకుని పలు గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మంగాపురతండా లో గిరిజనలు నృత్యాలతో ఆటా, పాటలతో సందడి చేశారు. సర్పంచ్ ధీరావత్ ఆశోక్రాణి, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ మాజీ చైర్మన్ బాలాజీ, గోబ్రియా నాయక్ తదితరులు పాల్గొన్నారు. రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కనుమ సందర్భంగా రైతులు పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

**కారేపల్లి, జనవరి 16, ప్రజా జ్యోతి :** ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గురువారం సింగరేణి మండల పరిధిలోని మాణిక్యారంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అమరజీవి కామ్రేడ్ రేపాకుల లాలయ్య స్మారకంగా ముగ్గులు, తాడులాగుడు(టగ్గాపోర్), చెంచా ఆట, కుర్చీ ఆట వంటి క్రీడలను నిర్వహించారు. పోటీల ప్రారంభ సూచికంగా ఐద్వా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ ఐ జెండాలను ఎగరవేసినారు. ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ హైదరాబాద్ లో ఈనెల 25 నుండి 28 తేదిలలో ఐద్వా 14 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. మహిళల హక్కుల, సమస్యలపై ఐద్వా నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు.



సమాజంలో సగ భాగం ఉన్న మహిళలు తమ శక్తిని ప్రపంచానికి చాటాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నాయకులు కరపటి సీతారాములు, వడ్డారి వీరబాబు, పోతర్ల నాగేశ్వరరావు, మేకల స్వరూపరాణి, టాకూరి లక్షి , లావణ్య, మౌనిక, వార్డు మెంబర్లు అజ్మీర జ్యోతి, భూక్యా విజయ గ్రామ పెద్దలు మేకల వీరన్న, ఈధర చలపతిరావు, రేపాకుల వీరభద్రం, భూసరాజు రామకఅష్ణ ,శ్రీను, జ్యోతి బాస్, అశోక్, రమేష్, రవి, లింగయ్య, ప్రదీప్, వెంకటేష్, మల్లయ్య పాల్గొన్నారు.

# కార్తికేయ సెల్ పాయింట్ యాజమాన్యం ఆధ్వర్యంలో కార్తికేయ రెస్టారెంట్ అండ్ కేఫ్






- స్వయంకృషితో శిఖరాలను అధిరోహిస్తున్న యువ కిరణం బొజ్జ వినోద్ కుమార్
- ముదిగొండ, మేడపల్లి గ్రామం సామాన్య రైతు కుటుంబంలో పుట్టి,అసాధారణ లక్ష్యాలతో దూసుకుపోతున్న యువకుడు
- బొజ్జ వినోద్ కుమార్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని మేడపల్లి గ్రామంలో ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన వినోద్ కుమార్ ప్రస్థానం నేటి యువతకు ఒక గొప్ప పాఠం.చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నా,అధైర్యపడకుండా తల్లి ఆశీస్సులను బలంగా మార్చుకుని అడుగులు వేశారు.శూన్యం నుండి శిఖరానికి.వినోద్ కుమార్ తన వ్యాపార ప్రయాణాన్ని కార్తికేయ సెల్ పాయింట్ ద్వారా ప్రారంభించారు.కష్టపడే తత్వం,కస్టమర్ల పట్ల ఉన్న నిబద్ధతతో మొబైల్ రంగంలో అతి తక్కువ కాలంలోనే విజయకేతనం ఎగురవేశారు. కేవలం లాభాలే ధ్యేయం కాకుండా, సేవా దృక్పథం ఉండాలని నమ్మే వినోద్.అన్నదానాలకన్నా మహా భాగ్యం అన్నదానం అనే గొప్ప నినాదాన్ని తన జీవిత ఆశయంగా మార్చుకున్నారు.రెస్టారెంట్ రంగంలో అడుగు –ఉపాధి కల్పన తన ఆశయాలకు రూపమిస్తూ,ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో రెస్టారెంట్ రంగంలోకి అడుగుపెట్టారు.ప్రముఖ నాయకులు తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా తన నూతన రెస్టారెంట్‌ను ప్రారంభించరు.ఈ వ్యాపారం ద్వారా కేవలం తను ఎదగడమే కాకుండా,తన చుట్టుపక్కల ఉన్న ఎంతోమంది యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి సుమారు పదిమందికి పైగా ఉపాధిని ఇస్తున్నారు.సమాజ సేవలో ముందుపీఠి వ్యాపారవేత్తగా ఎంత ఎదిగినా,తన మూలాలను మర్చిపోని వ్యక్తిత్వం వినోద్ కుమార్ ది.మేడపల్లి గ్రామం చుట్టుపక్కల ప్రాంతాల్లో జరిగే సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అందరి అభిమానాన్ని చూర గొంటున్నారు. న లుగురికి అన్నం పెట్టడంలో ఉన్న తృప్తి మరెక్కడా దొరకదని నమ్మే ఆయన,అన్నదాన కార్యక్రమాల ద్వారా నిరుపేదల ఆకలి తీరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.ముఖ్య అంశాలు మేడపల్లి గడ్డపై పుట్టిన ధీశాలి:తండ్రి లేని లోటును కష్టంతో భర్తీ చేసిన ధైర్యశాలి.తల్లి దీవెనలే రక్ష: తల్లిని దైవంగా భావించి ప్రతి అడుగులోనూ ఆమె ఆశీస్సులు తీసుకునే సంస్కారం.కార్తికేయ సెల్ పాయింట్ విజయం:సున్నా నుండి మొదలై మొబైల్ వ్యాపారంలో నమ్మకమైన పేరు.ఉపాధి ప్రదాత: స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ ఆర్థిక తోడ్పాటు.అన్నదానమే లక్ష్యం: పేదల ఆకలి తీర్చడమే పరమావధిగా జీవనం.నేడు ముదిగొండ మండలంలో బొజ్జ వినోద్ కుమార్ పేరు వినిపిస్తే అది ఒక విజేత పేరుగా, ఒక ఆపద్బాంధవుడి పేరుగా మారుమోగుతోంది. తన కష్టాన్ని,నమ్మకాన్ని నమ్ముకుని ముందుకు సాగుతున్న వినోద్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బంధుమిత్రులు, గ్రామ స్తులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తున్నారు.కృషి ఉంటే మనుషులు రుషులవుతారు.అన్న సామెతకు బొజ్జ వినోద్ కుమార్ నిలువెత్తు నిదర్శనం.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ జెండాల ప్రదర్శనలతో ర్యాలీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** జనవరి 18వ తేది, ఆదివారం తెలుగువారి ఆత్మ ప్రతీక,తెలుగువారి ఆరాధ్యదైవం నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా జరిగే కార్యక్రమాలు తెలుగు దేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయం లో ఎన్టీఆర్ ప్రతిమకు ఉదయం 9:00 గంటలకు ఘన నివాళులు అర్పించి తదనంతరం మన పార్టీ జెండాల ప్రదర్శనతో ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్ లో ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానిక పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి తదనంతరం నగరంలో వివిధ డివిజన్లలో, కూడళ్లలో జరిగే ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొని తిరిగి ఎన్టీఆర్ సర్కిల్ నందు ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమం ప్రారభించబడును.తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అన్న ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్యలో ఈ మహత్తర కార్యక్రమం నందు పాల్గొని ఆ మహనీయునికి ఘననివాళులు అర్పించాల్సిందిగా ఖమ్మం తెలుగుదేశం పార్టీ అడహక్ కమిటీ సభ్యులు కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్ చంద్ర,వడ్డెం విజయ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులే

- -ఆటో ర్యాలీని ప్రారంభించిన సిపిఐ నేత ప్రకాష్బాబు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కార్మిక హక్కులు, సంక్షేమం కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ జాతీయ కార్యదర్శి ప్రకాష్బాబు తెలిపారు. శుక్రవారం శ్రీశ్రీ సెంటర్లో శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభ ప్రచారంలో భాగంగా ఆటో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్బాబు మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల శ్రమకు తగిన వేతనం లభించడం లేదన్నారు. శ్రమకు తగినవిధంగా వేతనం లభించే చర్యలు తీసుకోవడంలో పాలకులు విఫలమయ్యారని ప్రకాష్బాబు ఆరోపించారు. మోడీ తెచ్చిన లేబర్ కోడ్లు కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని భవిష్యత్తులో కార్మిక వర్గం మరిన్ని క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొవాల్సి వస్తుందని యావత్ కార్మిక లోకం భవిష్యత్తు పోరాటాలకు సంసిద్ధులు కావాలన్నారు. ఆటో ర్యాలీ శ్రీశ్రీ విగ్రహం వద్ద ప్రారంభమై నగరంలోని అన్ని ప్రధాన వీధుల్లో సాగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి టి. రామాంజనేయులు, హవేలి ఏరియా సిపిఐ కార్యదర్శి ఏనుగు గాంధీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పి.మోహన్రావు,శ్రీనివాసరావు, జాకీర్, ఆముదాల వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల, ఆటల పోటీలు.





- ఆనంద మయంగా దేవ స్థానం ప్రాంగణం.

**కారేపల్లి, జనవరి 16,ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోగల సామ్య తండా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవ స్థాన ప్రాంగణమునందు దేవస్థాన ఆలయ చైర్మన్ ధరావత్ కళ్యాణ్ ఆధ్వ ర్యంలో ఘనంగా ముగ్గుల పోటీ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ భానోత్ హీరాలాల్, రెండో వార్డు సభ్యులు లకావత్ సుమ అప్పా రావు, మూడో వార్డు సభ్యులు పద్మ వెంకన్న సహకారంతో ఘనంగా ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముగ్గుల పోటీ విజేతలను సింగ రేణి మండల మీడియా మిత్రులు విజేత లను ప్రకటించారు. అనంతరం గ్రామ స్తులు సంక్రాంతి పండుగ సందర్భంగా తాడు లాగుట ఆటలో ఉత్సాహంగా పాల్గొంటూ సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదా యాలను ఇలాగే కొనసాగించాలని గ్రామస్తులు ఇదే తరహాలో పాల్గొం టూ ఏ పండగ వచ్చిన ఇలాగే జరుపు కోవాలని తెలిపారు. అలాగే ముగ్గుల పోటీ విజేతలుగా నిలిచినటువంటి వారిని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ముఖ్య అతిథులు అందించారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మూడో వార్డు సభ్యురాలు గుగులోత్ పద్మ వెంకన్న సహకారంతో బహుమతులను అంద జేశారు.అనంతరం స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన ఉప సర్పంచ్ వార్డు మెంబర్లతో పాటు అలయ చైర్మన్ , గ్రామ పెద్దలను శాలువాతో సన్మానిం చారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కులాల్, జర్నలి స్టులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరి శ్రీనివాస రావు, బానోతు బాలు నాయక్, కమిటీ గౌరవాధ్యక్షులు భూక్య సక్రియ, గ్రామ పెద్దలు బానోత్ రాందాస్, కమిటీ సభ్యులు గుగులోత్ రమేష్, నూనావత్ నాగేష్, బానోతు సుమ, గ్రామ మహి ళలు, పెద్దలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు పూర్వవిద్యార్థుల ఘన సన్మానం




**కారేపల్లి, జనవరి 16, ప్రజాజ్యోతి :** విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులు బాస టగా నిలవాలని పూర్వవిద్యార్థుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. శుక్ర వారం సింగరేణి మండలం బాజుమల్లాయిగూడెం హైస్కూల్‌లో పూర్వ విద్యా ర్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బాజుమల్లాయి గూడెం, చీమలపాడు, పాటిమీదగుంపు, నానునగర్‌తండా సర్పంచ్ లు కోరం కోటమ్మ, మాలోత్ లలిత, గుగులోత్ సుజాత, మాలోత్ విజయకుమారి లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరితో పాటు పూర్వ విద్యార్థులలో ఎస్సైగా పని చేస్తు సీఐగా పదోన్నతి పొందిన పోతుల శ్రీధర్‌ను సత్కరించారు. ఈసందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ బాజుమల్లాయిగూడెం హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణంతోపాటు, అవసరమైన అన్ని మౌళిక వసతుల కల్పనకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో కుటుంబ నిర్వహణకు, పిల్లలను పనికి తీసుకెళ్తున్నారని, దాని వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని, చట్ట ప్రకారం నేరమవుతున్నారు. పిల్లల చదవు, ప్రవర్తనపై తల్లిదండ్రుల నిరం తర పర్యవేక్షణ అవసరమన్నారు. అందరి సహకారంతో గ్రామాభివృద్ధి, విద్యా భివృద్ధికి పాటుపడతామని సర్పంచ్‌లు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూక్యా హాస్మీ, పోతుల శ్రీధర్,వేల్పుల ధన రాజు, గుర్రం హరినాథ్, సిలివేరు రమేష్, గుజ్జర్లపూడి మాధవరావు, జ్యోతుల సోమయ్య, తాటికొండ రాణి, పాటి కిష్టయ్య, మంద అమఅతరావు, దుద్దుకూరి సుమంత్, కల్లోజి సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల న్యాయమైన హక్కుల కోసం మద్దతుగా ఉంటా.. చంద్రావతి

(మొదటి పేజీ తరువాయి...)

కలిసి పండగ శుభాకాంక్షలు తెలియచేసి పెద్దలైనా మీ అందరి ఆశీస్సులు పొందాలని... మీ కార్యాలయానికి వచ్చానని అంటూ అందరికీ మిఠాయిలు పంచిపెట్టి ఆనందాన్ని కలిగించారు విశ్రాంతి ఉద్యోగ పోరాటాలతో నేను సైతం భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు యం, సుబ్బయ్య వైరా మండల శాఖ గౌరవ అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ,గౌరవ సలహాదారులు టి వి, కృష్ణయ్య, సూరి, అధ్యక్షులు చల్లా కృష్ణారావు మాచర్ల జయశంకర్, సామినేని వెంకటేశ్వరరావు షేక్, వలీజాన్, ప్రసాద్, కృష్ణారావు, కొంగర నాగేశ్వరావు, పిచ్చిరెడ్డి, సాయిబాబు, కృష్ణారావు, వెంకటేశ్వర్లు.తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల



- పోలింగ్ స్టేషన్స్ వార్డుల వారి ఫోటోతో కూడిన ఓటర్ల జాబితా విడుదల చేసిన కమిషనర్

**కల్లూరు జనవరి 16 ప్రజా జ్యోతి:** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మున్సిపా లిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎం. రామచంద్రరావు శుక్ర వారం నాడు ముసాయిదా ఓటర్ల ఫోటోలతో కూడిన తుది పోలింగ్ స్టేషన్స్ అదేవిదంగా వార్డుల వారి జాబితాను అధికారికంగా విడుదల చేశారు. ఈ జాబితా ప్రకారం మున్సి పాలిటీ పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 18,866గా నమోదు కాగా . ఓటర్ల వివరాలను పారదర్శకంగా వెల్లడించడమే లక్ష్యంగా, ఓటర్ల జాబితాలో వచ్చినటువంటి అభ్యంతరాలను పరిశీలించి ఈ ముసాయిదాను సిద్ధం చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు, 40 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా ఓటర్ల వివరములు మొత్తం 18,866 ఓటర్లలో మహిళలు 9,785 మంది ఉండగా, పురుష ఓటర్ల సంఖ్య 9,081గా తెలపటం జరిగింది. ప్రకటన వెలువడిలో మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, వార్డ్ ఆఫీసర్స్ , కంప్యూటర్ ఆపరేటర్స్, బిల్ కలెక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన జర్నలిస్టు రాంబాబు ను పరామర్శించిన టి.డబ్ల్యూ.జె.ఎఫ్."



**వేంసూరు,జనవరి16 ( ప్రజాజ్యోతి) న్యూస్:** ఇటీవల సత్తుపల్లి పట్టణంలోని రాణీ సెల బ్రేషన్ పంక్షన్ హాలు వద్ద జరిగిన అధికార పార్టీ కార్యక్రమంకు సంబంధించిన వార్త కవరేజ్ చేయడానికి వెళ్ళి రిటర్న్ అయి బయ టకు వచ్చి బైక్ పై వస్తుండగా సత్తుపల్లి నుండి అతి వేగంగా వస్తున్న రేజర్ల గ్రామా నికి చెందిన మల్లెల శ్రీనివాసరావు కారు డీ కొనడంతో సత్తుపల్లి ప్రజా గొంతుక దిన పత్రిక రిపోర్టర్ నల్లంటి రాంబాబు వెన్నుపూసకు కనిపించని బలమైన దెబ్బ తగిలి అక్కడిక్కడే కుప్ప కూలిపోగా అక్కడ ఉన్న కొందరు లేపి సత్తుపల్లి పట్టణంలోని రఘురామ్ ఆర్థోపెడిక్ ఆసుపత్రి కి తీసుకెళ్ళిన విషయం పాఠకులకు విదితమే.అనంతరం ఖమ్మం నగరంలోని వేద ఆసుపత్రిలో వైద్యం తీసుకొని తిరిగి రాంబాబు మండల పరిధిలోని సిద్దారం గ్రామంలో గల తన స్వగృహానికి వచ్చిన విషయం తెలుసుకున్న టిడబ్ల్యూజెఎఫ్ వేంసూరు మల్లూరు చంద్రశేఖర్ (తెలుగు గళం,నేటి ప్రజావాణి దినపత్రికల ఆర్ సి),ఆరెంపుల హరిబాబు(జాతీయవాణి దినపత్రిక)లు శుక్రవారం కలసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేత,పె ద్దలు రేజర్ల గ్రామ వాసి సుబ్బారెడ్డి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని న్యాయం కోసం వేచి చూస్తునన్నారు. సుమారుగా ఆరు నెలలపాటు విశ్రాంతి తీసుకోవా లని కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## మార్మోగిన.. అయ్యప్ప నామస్మరణ...

- మేళ తాళాలతో, బాణాసంచా నడుమ సాగిన అయ్యప్ప శరణు ఘోష
- అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు మహోత్సవం..



**ఖమ్మం వైరా జనవరి 16 ప్రజా జ్యోతి** మకర సంక్రాంతి పవిత్ర రోజుని పురస్కరించు కొని, అయ్యప్ప స్వామి భక్తులు యంద్రపుడి శివశంకర్, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి ఆభరణాల ఊరేగింపు మహో త్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వైరాలోని యంద్రపూడి కృష్ణారావు (తాతయ్యగురుస్వామి) నివాసం నుండి యంద్రపూడి శివ శంకర్ రమాదేవి దంప తులు యంద్రపూడి నితీష్, దేవాలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం అయ్యప్ప స్వామి ఆభరణాలను తలపై పెట్టుకుని స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో పురవీధుల్లో మేళ్ల తాళాలు దప్పు వాయిద్యాలు టపాసుల కాంతులతో, ఆభరణాల యాత్ర శోభాయమానంగా సాగింది. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఒకరి తర్వాత ఒకరు ఆభరణాలను తలపై ఎత్తుకొని, భక్తి పర వశంలో మునిగితేలారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం గౌరవ అధ్య క్షులు వనమా విశ్వేశ్వరరావు, నాయుడు వరుణ్ దంపతులు, కొప్పురావూరి సుమంత్ శబరి నాథ్, నూకల వాసు, రాయల నాగేశ్వరరావు( గురు స్వామి ) కొణ తాలపల్లి సుజిత్, సుగ్గల విజయ్, మాలే ఉదయ్ తేజ, సింగు బద్రి, వజినేపల్లి రవి, కొమిరిశెట్టి శ్రీధర్, నూకల ప్రసాద్, కొప్పురావూరి కృష్ణమూర్తి, కొల్లా రాంబాబు నంబూరు ప్రసాద్ బోనాల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మంగాపురంలో ఘనంగా ముగ్గుల పోటీలు



**నేలకొండపల్లి, జనవరి 16 ప్రజా జ్యోతి :** మండలం లోని మంగాపురం లో గురువారం సర్పంచ్ దిరావత్ అశోక రాణి ( ధీరావత్ రాధాకృష్ణమూర్తి ) ఆధ్వ ర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పోటీలో పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి తేజస్విని , రెండో బహుమతి గాయత్రి , మూడో బహుమతి సుప్రియ స్వర్ణ లు పొందారు. కాగా పోటీలో పాల్గొన్న 72 మంది కి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధీరావత్ అశోకా రాణి ఉపసర్పంచ్ నాగరాజు, ధీరావత్ బాలాజీ నాయక్, భూక్య గోబ్రియా నాయక్, దినావత్ రాధాకృష్ణమూర్తి, భూక్య సీతనా యక్, భూక్య బడక, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, కండక్టర్ రమణ, చిరంజీవి, తేజావత్ నాగరాజు, తేజావత్ మోహన్ రావు తేజావత్ అనిల్ , భూక్య సుమన్, భూక్య కళ్యాణి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాలక మండల సభ్యులు,తది తరులు పాల్గొన్నారు.